

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 1 ఆగస్టు 2025

పేజీలు 11





## సాంకేతిక పరిజ్ఞానంతో ఎఫ్‌సీఓలు

# అధిక ఆదాయం గడించాలి..

ఉద్యానవన పంటలు పండించుటలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.. ఎఫ్.పి.ఓలకు బ్యాంకుల రుణాలు, సబ్సిడీ ద్వారా అధునాతన వ్యవసాయ యంత్రాలు అందించి అన్ని విధాలుగా సహకారం అందించే దిశగా చర్యలు తిసుకుంటున్నాం..

జిల్లా కలెక్టర్
డా. ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలోని ఎఫ్.పి.ఓ లు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని అధిక ఆదాయం గడించాలని,వారికి బ్యాంకుల రుణాలు, సబ్సిడీ ద్వారా అదునాతన వ్యవసాయ యంత్రాలు అందించి అన్ని విదాలుగా సహకారం అందించే దిశగా చర్యలు తిసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ , జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రైతు ఉత్పత్తిదారుల సంస్థల అభివృద్ధి కొరకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం, అగ్రిస్టాక్ వర్క్ షాప్ ను వ్యవసాయ శాఖ మండల మరియు డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రైతు ఉత్పత్తిదారుల సంస్థల సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. వారి కార్యక్రమాలను ప్రభుత్వం నుంచి వారి అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలను తెలుసుకుని, వారికీ తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయాన్ని రైతుకు లాభదాయకంగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సంబందిత అధికారులను కోరారు. సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా డ్రోన్లను అధిక శాతం వినియోగించుకొవలన్నారు. రైతులు ఒకే రకమైన పంటలు పండించడమే కాకుండా చిరుదాన్యాల పంటలు పండించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఎఫ్.పి.ఓ లు ప్రభుత్వ పాలసీలు వినియోగించుకొని ముందుకెల్లలన్నారు. అగ్రిస్టాక్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా తీసుకువచ్చే నూతన వ్యవసాయ మార్పులపై వ్యవసాయ అనుబంద శాఖ అధికారులకు కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేస్తూ .. మిగతా 2లో..

## గురుదక్షిణామూర్తికి విశేష పూజలు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరి పారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలో చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.









## వాకాడు తహసీల్దార్ రామయ్య సస్పెండ్

**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు మండలం తహసీల్దార్‌గా నిధులు నిర్వహిస్తున్న రామయ్యను గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సస్పెండ్ చేశారు. గతంలో పెళ్లకూరు విఆర్ఓ కళ్యాణి తో ఆరోపణలు ఫిర్యాదు మేరకు వాకాడు తహసీల్దార్ రామయ్యను సస్పెండ్ చేసినట్టు తెలిసింది.

## అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### సీఎంతో నిర్వహించిన వీసీలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టిందనీ, ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం మిగతా 2లో..



## గృహ నిర్మాణాలు

# వేగవంతం చేయాలి

– చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ 3లో..






## సాంకేతిక పరిజ్ఞానంతో ఎఫ్.పి.ఓలు అధిక ఆదాయం గడించాలి

మొదటిపేజీ తరువాయి

అగ్రిస్టాక్ అనేది రైతు రిజిస్ట్రీ, జియో–రిఫరెన్స్ విలేజ్ మ్యాప్స్ క్రాప్ ఫోన్ రిజిస్ట్రీతో సహ ముఖ్య మైన వ్యవసాయ డేటాసెట్లను ఏకీకృతం చేసే సమాఖ్య అని అన్నారు. ఈ డేటాసెట్ లు యూని ఫైడ్ పార్మర్ సర్వీస్ ఇంటర్ఫేస్ ద్వారా ఏకీకృతం చేయబడతాయని, బ్యాంకులు, బీమా సంస్థలు, వ్యవసాయ సాంకేతిక సంస్థలు, ప్రభుత్వ విభాగా లతో మద్య సహవాటాదారులకు అనుమతిస్తుం దన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఎన్నెముకగా నిలవడమే కాకుండా, ఆహార భద్రత, ఉపాది, జీవనోపాధిని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయంలో ఆదునిక టెక్నాలజీను మేళవించి వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో జిల్లావ్యవసాయాధికారి ప్రసాద రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి దశరథరామి రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి రవి కుమార్, సునీల్, సతీష్ కుమార్, రవి కుమార్, జిల్లా సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారి, శ్రీనివాసులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాస్, జగదీశ్, రీజనల్ మేనేజర్ భాస్కరయ్య, రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏఓలు తదితరులు పాల్గొన్నారు.

### అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం
# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం సన్నద్ధం కావా లన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించ నున్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 154807 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటివరకు 150161 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 3114 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 1532 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ–పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2 న విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ఇందులో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని సచివాలయాల స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలని, ప్రతి రైతుకు లింక్ షేర్ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌లోని "మీ స్థితిని తెలుసుకోండి" ఎంపిక ద్వారా రైతులు అర్హత అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చన్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్ ను బ్యాంకు అకౌంట్ కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పనులను పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. అన్ని వర్గాల కౌలు రైతులకు రూ. 10000/- చొప్పున అక్టోబరు జనవరి నెలలలో రెండు విడతలుగా మొత్తం రూ. 20,000/- ఇవ్వనున్నారు అని తెలిపారు.

# కట్టమంచి స్మశానవాటిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక పరిధిలోని కట్టంచి స్మశానవాటికను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ గురువారం ఉదయం పరిశీలించారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు కమిషనర్ ఎంహెచ్వో డా.పి.లోకేష్, ఎసీపీ నాగేంద్రలతో కలిసి పరిశీలించారు. స్మశానంలో స్థలం కొరత కార ణంగా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో స్మశానంలో



మళ్లకంపలతో నిండిన స్థలాలను శుభ్రం చేయా లని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో జేసీబీతో ముళ్లపొదలు తొలగించే పనులు ప్రారంభించారు. అనంతరం కమిషనర్ హైరోడ్డులో మండీ వీధిలో పర్యటించారు. డ్రైనేజ్ సమస్య పరిష్కారం పై అధికారులతో చర్చించారు. కాలువల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## రేపు ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఫ్యాప్టో పిలుపు మేరకు ఉద్యోగ, ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శనివారం రాష్ట్ర వ్యాప్తం జరిగే ధర్నా ను ఉద్యోగులు విజయవంతం చేయాలని ఫ్యాప్టో (ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) ఛైర్మన్ ఎస్ సురేష్ పిలుపునిచ్చారు. 12వ వేతన సవరణ సంఘం నియమించాలని, వెంటనే 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధా నాన్ని అమలు చేయాలని 18 డిమాండ్లతో నిరసన తెలపనున్నట్లు పేర్కొ న్నారు. ధర్నాను తీర్మానించిన వారిలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు ముత్యాల రెడ్డి, వేణుగోపాల్, బాలసుబ్రమణ్యం, జగన్నాథం, లక్ష్మయ్య, మల్లికార్జున, రామచంద్రయ్య, మురళి ఉన్నారు.

## పుత్తూరు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** 2025– 26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరబోయే విద్యార్ధిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బి ఏ ఎకనామిక్స్, బిఏ పొలిటికల్ సైన్స్, బీకాం జనరల్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బి ఎస్ స్సి మ్యాథమెటిక్స్, బీఎస్సీ బాటని, బీఎస్సీ జువాలజీ, బీఎస్సీ కెమిస్ట్రీ, బిఎస్సి ఫిజిక్స్, బిఎస్సి కంప్యూటర్ సైన్స్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కళాశాలలో ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్ లు, వర్చువల్ తరగతి గదులు ఉండటం వల్ల ప్రాక్టికల్ జ్ఞానాన్ని విద్యార్థులు పొందవచ్చు, డాక్టరేట్ విద్యార్హతలు గల అధ్యాపకుల సేవలను విద్యార్ధిని విద్యార్థులు వినియోగించుకోవాలని, డిగ్రీలో చేరదల్చిన విద్యార్థిని విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకొని కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలియజేస్తున్నారు. ఇతర వివరాలకు పనివేళల్లో ఆఫీసులో సంప్రదించవచ్చు... లేక 9441775347, 8374556441 నంబర్లలో గాని సంప్రదించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి తెలియజేస్తున్నారు.

## ఎల్లసిరి చెరువులో మట్టి తవ్వకాలను ఆపాలి..

**తహశీల్దార్‌కు ఆయకట్టు రైతుల తరపున వినతి పత్రం అందజేత**

**చిట్టమూరు మేజర్ న్యూస్**

చిట్టమూరు మండలం ఎల్లసిరి చెరువులో కొన్ని రోజులుగా అక్రమంగా పెద్ద ఎత్తున జరుగుతున్న మట్టి తోలకాలను ఆపాల ని ఆయకట్టు రైతుల తర పున స్థానిక నాయకులు అష్విన్ రెడ్డి గురువారం



తహశిల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజాస్వామ్యా నికి పాతరేశారన్నారు. ఎల్లసిరి చెరువులో కొనసాగుతున్న మట్టి తోలకాలతో ఆయకట్టు రైతులు భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశా రు. వర్షాభావ పరిస్థి తులలో రైతాంగానికి సాగు నీరందక ఇప్ప టికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని చెరువు పైభాగంలో విచ్చలవిడి తవ్వకాలతో 20 నుంచి 30 అడుగుల లోతులో మట్టిని తరలించడంతో ఏర్పడ్డ గోతులతో ఆయ కట్టుకు సాగునీరందక పరిస్థి తులు ప్రశ్నా ర్థకంగా మారనుంద న్నారు. పెద్ద ఎత్తున ఏర్పడ్డ గుంతల వల్ల స్థా నికంగా పశువుల కాప రులు, మూగజీవాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా బతికే ఈ ప్రాంత రైతాంగానికి మట్టి తోలకాలతో భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదముందన్నారు. విచ్చలవిడి తవ్వకాలతో ఆందోళనలో ఉన్న రైతాంగానికి అధికారులు భరోసా కల్పించి, మట్టి తోల కాలను నియంత్రించి ఆయకట్ట రైతులకు అండగా నిలవాలన్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి చెరువులో అక్రమ మట్టి తోలకాలపై చర్యలు చేపట్టాలని కూడా ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని మహిళ చెరువులో పడి మృతి

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ కోట చెరువులో పడి గుర్తు తెలియని మహిళ మృతి చెందింది, బుధవారం రాత్రి ఆమె మతిస్థిమితం లేకుండా చెరువులో దిగి పడి మృతి చెందింది, చుట్టుపక్కల ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు, ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని వెలికితీగా గుర్తు తెలియని మహిళా శవం గుర్తించారు. శవాన్ని పుత్తూరు ప్రభుత్వాసుపత్రిలో శవం పంచినామి నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.



### బ్రేక్స్ ఇండియా కంపెనీ సంప్‌లో పడి
## కార్మికుడు కార్మికుడు దుర్మరణం

**నాయుడుపేట ,మేజర్ న్యూస్**

నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ లో ఉన్న బ్రేక్స్ఇండియా కంపెనీ సంప్ లో పడి ఓ కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గుంటూరుకు చెందిన శ్రీరామ్( 25) బ్రేక్స్ ఇండియా కంపెనీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు. గురువారం కంపెనీలో పని చేసేందుకు వచ్చిన శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడిపోయాడు. సుమారు గంట తర్వాత తోటి కార్మికులు గమనించి అతనిని బయటకు తీసి నాయుడుపేట పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు సూచించడంతో మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా బ్రేక్స్ ఇండియా కంపెనీలో ప్రమాద భరితంగా ఉన్న సంప్ పై ఎలాంటి బండలు ఏర్పాటు చేయకపోవడం వల్లే విధులు నిర్వర్తించడం కోసం వచ్చిన కార్మికుడు శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడి మృతి చెందారని కార్మికులు అంటున్నారు. కాగా మేనకూరు సెజ్ లోని పలు పరిశ్రమల్లో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు అనేకమంది కార్మికులు మృతి చెందుతున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.



# ముగిసిన సద్గమయ శిక్షణా తరగతులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యం లో జూలై 28 నుంచి నాలుగు రోజుల పాటు టీటీడీ పాఠశాలల్లో నిర్వహించిన సద్గమయ శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి టీటీడీ అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతు లలో విద్యార్థులకు భక్తి భావం, భగవద్గీత, మాన వీయ కోణం, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, క్విజ్, సింహావలోకనం, విద్యార్థులలో స–జనాత్మ కత, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు, మన సంస్కృతి – సాంప్రదాయాలు తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా శిక్షణ ఇచ్చారు. ఇందులో టిటిడ కి చెందిన ఎస్.జీ.ఎస్. హైస్కూల్, ఎస్వీ ఓరియం టల్ హైస్కూల్, ఎస్వీ హైస్కూల్, ఎస్.కె.ఆర్.ఎస్ ఇంగ్లీషు మీడియం స్కూల్, ఎస్వీ బాలికల పాఠశాల, తాటితోపులోని ఎస్.కె.ఎస్. హైస్కూల్, తిరుమలలోని ఎస్వీ హైస్కూల్ లలో చదువుతున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.



# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పూతలపట్టు, జీడి నెల్లూరు, నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులు, డిఈలు, ఏఈలు, పిఆర్ ఏఈ లతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో ఉన్న గృహాలను, లేఅవుట్లను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించాలని ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పని చేయాలని, పురోగతి సాధించాలని సూచించారు. లబ్దిదారులను ప్రోత్సహించి నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపకన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలని చెప్పారు. పేస్ అథెంటికేషన్, స్టేజ్ అప్డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్దిదారులు తెలియజేయాలని చెప్పారు. ప్రతి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెలకు రెండు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించాలని ఆదేశించారు. అదే విధంగా నెలకు నాలుగు ఇళ్ల వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణం పనులు పురోగతి సాధించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్దిదారులు తెలియజేయాలని చెప్పారు. వివిధ లేఔట్ లలో పలు సమస్యలపై ఆరా తీశారు, అప్రోచ్ రోడ్డు కొరకు, విద్యుత్ సౌకర్యం కొరకు, త్రాగు నీటి కొరకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాకు నివేకలు అందజేసిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, హౌసింగ్ నిర్మాణాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. హౌసింగ్ అక్కర్లేని లబ్ధిదారుల జాబితాను హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్సీ, బీసీ వర్గాల వారికి రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అంస్తున్న అదనపు సాయంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. పూతలపట్టు నియోజకవర్గం సంబంధించి 10,348 ఇళ్ళు మంజూరు కాగా ఇందులో రూ. 14.20 కోట్ల ఖర్చుతో 7,896 ఇళ్లు పూర్తయినవని, 2217 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. జూలై నెలకు సంబంధించి 35 గృహాలు స్టేజ్ కన్వర్షన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కింద 863 మంకి 2.19 కోట్ల ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. జీడి నెల్లూరు నియోజకవర్గానికి సంబంంచి 10,740 2 మంజూరు కాగా ఇందులో రూ.14.54 కోట్లతో 8,057 ఇళ్లు నిర్మాణాలు పూర్తికాబడినయని 2,454 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. జూలై నెలకు సంబంధించి 76 గృహాలు స్టేజి కన్వెన్షన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కింద 1,191 మం లబ్ధిదారులకు రూ.3.0 కోట్లు ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ లు, రాఘవయ్య, యోగమత్య నాయుడు, హౌసింగ్ ఏఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం:తుడా చైర్మన్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా గత మూడు రోజుల నుంచి రాష్ట్రస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్సహంగా జరుగుతున్నాయి. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతి ప్రధానోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. తద్వారా వారికి ఉన్నత స్థాయి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడాభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగా తుడా నిధులతో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అభివృద్ధి చేస్తున్నమని వెల్లడించారు. అనంతరం బ్యాడ్మింటన్ సింగల్, డబుల్,మిక్స్ విన్నర్స్ రన్నర్స్ కి బహుమతి ప్రధానం చేసి వారిని అభినందించారు. అలాగే ముఖ్య అతిథులను చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, సీనియర్ నేత దంపురి భాస్కర్ యాదవ్, బ్యాట్మెంటన్ ఇంటర్నేషనల్ ప్లేయర్ కిడంబి నందగోపాల్, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్యాంకు భద్రతపై పరిశీలన చేసిన సిఐ

**సూళ్లూరుపేట: మేజర్, న్యూస్** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సర్కిల్ ఫరిధి లోని సూళ్లూరు పేట, తడ, బ్యాంకల అధికారులతో సూళ్లూరుపేట సిఐ మురళి క్రిష్ణ పర్వేక్షణ లో గురువారం బ్యాంక్ లలో ఏర్పాటు చేసిన భద్రత పరిశీలన పై సమీక్షించారు. అనంతరం 16బ్యాంక్లకు సంబందించిన మేనేజర్లతో సమిక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల హిందూపురంలో జరిగిన దొంగతనాన్ని దృష్టి లో ఉంచుకుని ప్రతి బ్యాంక్‌లోపల సి. సి. కెమరాలు. సెక్యూరిటి భద్రత ను పటిష్ట పరుచు కోవాలన్నారు. ఈ సమావేశంలో తడ ఎస్.ఐ. కొండప్ప నాయుడు. తది తరులు పాల్గొన్నారు.

## శ్రీ ధర్మరాజుల దేవాలయ నిర్మాణానికి భూమిపూజ



**శాంతిపురం, మేజర్‌న్యూస్**

శాంతిపురం మండలం కర్లగట్ట గ్రామంలో నెలకొన్న శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల దేవాలయ అభివృద్ధికి కొరకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5.34 కోట్లు మంజూరు చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమానికి వేద పండితులతో గురువారం భూమిపూజ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం,టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం, కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు శాంతిపురం మండలం నాయకులు కార్యకర్తలు కర్లగట్ట చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్యన్న బాగున్నావా..



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం,వైయస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనలో భాగంగా ఈ సందర్భంగా ఆయనను హెలిపాడ్ వద్ద శాలువాతో సత్కరించారు. దీంతో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సత్యన్న బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు విషయాలను ఆయనతో చర్చించారు.

## పాపా నాయుడుపేట ధర్మరాజులు స్వామి బ్రహ్మోత్సవాలకు బిజెపి నేతకు ఆహ్వానం

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం పాపా నాయుడుపేట శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు కు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహనాధికారి మునిశేఖర్, చేనేత సంఘ సభ్యులు వి. కృష్ణప్ప మొదలి, ఎం. అర్జున్ బాబు, రవి కుమార్, దొరకృష్ణ, జాఫర్, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రోశయ్య, సీతాఫతి విజయ్, శేఖర్, తంబ శీనా, లోకా తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య



**నాయుడుపేట,మేజర్ న్యూస్** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా ఈగ బాలయ్య పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు ఈగ బాలయ్య నిఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. ఓజిలి మండలం లోని కురుగొండ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఈగ బాలయ్యనీ ఉపాధ్యాయులుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య,మండల విద్యాశాఖ అధికారి (2) చంద్రశేఖర్, పాల్గని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన ఉపాధ్యాయులు ఈగ బాలయ్య సేవలు మరువలేనివన్నారు. విధుల్లో 39 సంవత్సరాలు బాధ్యతగా వ్యవహరించి సకాలంలో పూర్తి చేసేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ , వివిధ పాఠశాల ఉపాధ్యాయుడు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బయప్పగారిపల్లి సింగిల్ విండో కార్యవర్గం



**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని పలమనేరు మండలం బయప్ప గారిపల్లి సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు గురువారం సాయంత్రం సన్మానించారు. బయప్పగారిపల్లి సింగిల్ విండో చైర్మన్ గా వెంకటమునిరెడ్డి, డైరెక్టర్లుగా భాస్కర్, వెంకట్రామయ్యలు నియమితుల య్యారు. దీంతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వ కంగా కలిసి వారు సన్మానించారు. ఈ కార్య క్రమంలో పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి,వెంకటరత్నం, జగదీష్ నాయుడు, సెల్వరాజ్,స్వతంత్ర బాబు, కవీంద్రనాయుడు, అమర్నాథరెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**CHANGE OF NAME**

I, **Tammisetty Jyothi,** wife of **Tammisetty Chinna Ramanaiah,** Hindu, aged about 33 years, residing at **Ozili Village and Post, Onili Mandal, Tirupati District.,** I stat that previously I was issued bank account in my (Old Name) **Thammisetty Lakshmi,** I state that my now name was changed to **Tammisetty Jyothi.** I state that in my aadharr card bearing No.**2448 9510 7207** and in my Voter Card bearing No.**XJB1702877** my name is shown **"Tammisetty Jyothi"**

**నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడ మేమనగా కార్వేటి నగరం మండలం ఎం. ఎం. విలాసం గ్రామ పంచాయతీ కి చెందిన గుండు గాని హరిజనవాడలోని శ్రీ నడివీధి గంగమ్మ ఆలయము, వడ్డిండ్ల గ్రామంలోని శ్రీ వినాయక స్వామి దేవాలయము, ఎం కృష్ణాపురం గ్రామంలోని శ్రీకృష్ణుని దేవాలయము, కనకమ్మ కండ్రిగ గ్రామంలోని శ్రీ నిప్పుల పోలక్షమ్మ దేవాలయం, మునీరెడ్డి కండ్రిగ గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం లు కలదు. ఈ దేవాలయాలను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 కింద రిజిస్టర్ చేయదలచినాము ఇందుకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ చిత్తూరు వారి కార్యాలయం నందు 15 రోజులలోపు తెలియజేయగలరు.

**ఎం ఎం విలాసం గ్రామపంచాయతీ ఆలయ కమిటీ**
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా.

# శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి

### – జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని, మీ సేవలు చిరస్మరణీయమని ముఖ్య ప్రణాళిక శాఖలో 37 సంవత్సరాల సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న బి.సాంబశివా రెడ్డి, సహాయ సంచాలకులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఘనంగా సన్మానించారు. గురువారం మధ్యాహ్నం డిఆర్‌డిఎ సమావేశ మందిరం నందు సహాయ సంచాలకులు బి.సాంబశివారెడ్డి వారి సతీమణిని జిల్లా కలెక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ 37 సంవత్సరాల పాటు అంకితభావంతో అందించిన సేవలను జిల్లా కలెక్టర్ ముఖ్య ప్రణాళిక శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధత విధులు నిర్వహించడంలో, విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకొని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వహించడం మామూలు విషయం కాదన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని తెలిపారు. మీ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని మీ కుటుంబ సభ్యులతో మీ యొక్క ఈ ప్రయాణం సుఖ సంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు ముఖ్య ప్రణాళిక శాఖలో సభ్యులేనని ఎలాంటి సమస్య వచ్చినా తమ సంప్రదించాలని సూచించారు. విధుల పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసేవారిని, ఆయన పనితీరు కింద స్థాయి ఉద్యోగులను మార్గదర్శకమని పేర్కొన్నారు. ముఖ్య ప్రణాళిక అధికారి ఇతర సిబ్బందితో ఉన్న అనుభవాలను జ్ఞాపకాలను పంచుకున్నారు. తన రిటైర్డ్ జీవితాన్ని ఆనందంగా ఆరోగ్యంగా గడపాలని వారు ఆకాంక్షించారు.



# ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శించడంపై జగన్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలి

### – రుద్రకోటి సదాశివం సూచన



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** టీడీపీ మహిళా ఎమ్మెల్యే వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ వైసిపి నేత ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరామర్శకు వెళ్లడం ఎంతవరకు సమంజసమో ఆయన ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం సూచించారు. మహిళల పట్ల ఏ మాత్రం గౌరవం లేకుండా వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఈ చర్యలను మేధావులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయని అందుకే జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనను జనం కూడా బహిష్కరించినట్లు వెలవెలపోయిందన్నారు. అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని వారి రాజకీయ భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వకపోగా కూటమి ప్రభుత్వంలో రాజకీయంగా ముందడుగు వేస్తున్న మహిళల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా, కించపరిచేలా మాట్లాడిన వైసీపీ నేతలను మందలించడానికి బదులుగా వారిని మరింతగా రెచ్చగొట్టేలా జగన్మోహన్ రెడ్డి తీరు ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# హస్త కళాకారుల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా

### – అంతరించిపోతున్న కలను బతికించుకుందాం.. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్..



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో హస్త కలలను కళాకారులను అభివృద్ధిపరిచేందుకు తన వంతుగా శాయశక్తుల కృషి చేస్తానని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చెప్పారు. గురువారం శ్రీకాళహస్తిలోని భానోదయ కలంకారి 15వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యత పొందిన కలంకారి హస్తకళల వస్త్రాలు ప్రాచుర్యం పొందాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులయ్యానని పేర్కొన్నారు. కనుమూరు అవుతున్న కళలను, ఎంతో ఇష్టంతో నేర్చుకున్న కలంకారి హస్తకళ నేర్చుకొని కుటుంబంలో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ఇంట్లో మగాళ్లకు తోడుగా ఆర్థికంగా మహిళలు తోడ్పాటు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తికి చెందిన కలంకారి ఆస్తకళ అన్ని విధాలుగా అభివృద్ధి జరిగే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో హస్తకళలకు ఆదరణ లేకపోవడంతో చాలావరకు కనుమరుగవుతున్నాయని వాటిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి దిశలోకి తీసుకెళుతున్నట్లు చెప్పారు. హస్తకళాకారులు ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులకు ఈ కలను నేర్పించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో చర్చించి క్రాఫ్ట్ విలేజ్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రధాన కార్యదర్శి పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్ సహాయ కార్యదర్శి బాటసారి తిరుపతి సిటీ ఉపాధ్యక్షులు పార్ధు శ్రీకాళహస్తి జనసేన నాయకులు కుమార్ మహేష్ లీలా చిరంజీవి, జయప్రకాష్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారకంగా నిర్వహించాలని రాయల్ పీపుల్స్ ఫ్రెంట్ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రాయల్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం రాయల్ కోటలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్ పి ఎఫ్) నిర్వహించిన పాదయాత్రకు విశేష స్పందనతో దిగ్విజయంగా సాగింది. ఈ సందర్భంగా రాయల్ పూపుల్స్ ఫ్రంట్ సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయల్ మార్చ్ ప్రారంభం మాత్రమేనని శ్రీకృష్ణదేవరాయలు జయంతిని ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించని పక్షంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. రాయలసీమ నుంచే కాక విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల నుంచి కూడా పెద్దమొత్తంలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్ పి ఎఫ్) సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, బలిజ కుల సంఘాల ప్రతినిధులు, కుల పెద్దలు హాజరై విజయవంతం చేశారు. చంద్రగిరి రాయల కోట నుండి పాదయాత్రగా వెళ్లి అలిపిరి చేరుకొని అలిపిరి పాదాల వద్ద కొబ్బరికాయలు కొట్టి తదుపరి టిటిడి పరిపాలన భవనం ఇఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్, చంద్రగిరి మునిరత్నం రాయల్, విజయవాడ పోరుమామిళ్ల ఈశ్వర్, గుంటూరు అమ్మ శ్రీనివాస్ నాయుడు, పుత్తూరు గోపి రాయల్, నగిరి బాబు, పిచ్చాటూరు త్యాగరాజు, పులివెందల అల్లం రంగనాయకులు, కడప శ్రీపతి, చక్రవర్తి, చిత్తూరు కోటేశ్వరరావు, పూతలపట్టు హేమాద్రి, పుంగనూరు రాఘవ, ఎర్రవారిపాళెం రఘు, రెడ్డప్ప, బాల పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం తోనే సుపరిపాలన



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్రంలో సుపరిపాలన అందుతోందని తెదేపా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్ చెప్పారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్గనిర్దేశం మేరకు చిత్తూరు రూరల్ మండలంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయని చెరువు, తొప్పాతిపల్లి, పెద్దశెట్టి పల్లి, తుమ్మిందపాళ్యం, చెర్లోపల్లి, అనంతాపురం, కుచ్చి వేడు, పచ్చనపల్లి, తాళంబేడు గ్రామ పంచాయతీల పరిధిలో మండల, స్థానిక తెదేపా నాయకులు "సుపరిపాలలో తొలి అడుగు" కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలుపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచి ఇవ్వడం జరుగుతుంది అని, దీపం 2.0 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు వేశామన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని నాయకులు వివరించారు. కార్యక్రమాల్లో మండల తెదేపా అధ్యక్షుడు రఘు, ప్రధాన కార్యదర్శి శ్యామ్, నాయకులు జయచంద్ర నాయుడు, మోహన్ రాజ్, శశికర్ బాబు, మేసక్, రాజా, కందస్వామి, జగదీశ్వర్ నాయుడు, గిరి, మునిరత్నం, యదుభూషణ్, పురుషోత్తం, కాశీనాథ్, ఉదయ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు చదువుకు మోక్షం : ఇరుకు గదుల నుండి ఆహ్లాదకరమైన గదుల్లోకి మార్పు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువులు నేర్చుకోవాలన్న తపనతో తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారు. కానీ వెదురుకుప్పంలోని వెదురు కుప్పం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలమోడల్ స్కూల్లో విద్యార్థులు చదువు కోసం పడరాని పాట్లు పడుతుండడం పలువురిని కలచివేసింది. వెదురుకుప్పం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను గత ప్రభుత్వంలో మోడల్ స్కూల్ గా ప్రకటించింది.మోడల్ స్కూల్ పేరుకు మాత్రమే. ప్రభుత్వ పాఠశాలలో రెండు ఇరుకైన గదులు ఉన్నాయి. ఈ పాఠశాలలో ఐదు తరగతులతో సుమారు 80 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 80 మంది విద్యార్థులు రెండు ఇరుకైన గదుల్లో బిక్కుబిక్కుమంటూ చదువులను కొనసాగిస్తున్నారు. అదే గదుల్లో మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన కోడిగుడ్లు, బియ్యం, ఇతర వస్తువులు నిల్వ ఉన్నాయి. వస్తువులు కు ఫోను మిగిలిన స్థలంలో విద్యార్థులు ఒకరిపై ఒకరు కూర్చునే పరిస్థితి ఏర్పడింది. దీంతో చదువులు కష్టంగా ఉన్నట్లు గుర్తించిన ఉపాధ్యాయులు మండల స్థాయి అధికారులను ఆశ్రయించారు. ఉపాధ్యాయుల విన్నపాన్ని ఆలకించిన ఎంఈఓ జిల్లా స్థాయి అధికారులకు సమాచారాన్ని చేరవేశారు. సమాచారం మేరకు అక్కడే సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెదురుకుప్పంలో ఖాళీగా ఉన్న గదుల్లోకి మార్పు చేపించే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. దీంతో విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీ గదిలోకి వచ్చేసారు. దీంతో విశాలమైన గదుల్లో ఆహ్లాదకరంగా తమ విద్యార్థులు చదువుకుంటున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందాన్నివ్యక్తం చేస్తున్నారు. తమ విద్యార్థులకు గదులు కేటాయించిన జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు పాఠశాల గుప్రధానోపాధ్యాయులకు విద్యార్థులు తల్లిదండ్రులు ధన్యవాదాలు వ్యక్తం చేశారు.







## గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పాపానాయుడుపేట శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి వారిచే బ్రహ్మోత్సవాలు గోడ పత్రికలను ఆవిష్కరించారు. శ్రీ ద్రౌపది సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు. మండల టిడిపి అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, పాపా నాయుడు పేట టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని మహిళా ఆత్మహత్య

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్:** ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం సాయిబాబా గుడి సమీపంలో భర్త తాగుడుకు బానిస కావడంతో చెప్పిన మాట వినకపోవడంతో క్షణికావేశంలో 308 సంవత్సరాల కన్మణి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. మద్యానికి బానిసైన భర్త లో మార్పు తీసుకురావడానికి భార్య కన్మణి ఎంత ప్రయత్నించినప్పటికీ భర్త పెడచెవిని పెట్టడంతో దీంతో చేసేది ఏమీ లేక క్షణికావేశంలో భార్య ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి ఇబ్బందుల ఫిర్యాదు మేరకు ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం ఎస్ వి మెడికల్ కళాశాలకు తరలించారు.

# అన్న క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే కఠినచర్యలు

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అన్న క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. గురువారం ఉదయం నగరంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను, ఎమ్మార్ పల్లి లోని యాచకుల సహాయక కేంద్రాన్ని అధికారులతో కలసి పరిశీలించారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్న క్యాంటీన్ల నిర్వాహకులతో సమావేశమయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించక పోతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్యాంటీన్లోనికి ఆహార పదార్థాలు తీసుకురాక ముందే శుభ్రం చేయాలని అన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. టోకెన్లు ఆన్లైన్ ద్వారానే పంపిణీ చేయాలని, నిర్ణీత సమయంలో ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలన్నారు. ఆహార పదార్థాలు అందించే వారు ఖచ్చితంగా ధరించాలని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని అన్నారు. ప్రతి అన్నా క్యాంటీన్ వద్ద సమయాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. యాచకుల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు, అన్న క్యాంటీన్ల నిర్వాహకులు పాల్గొన్నారు.



## చెంగాళమ్మ తల్లిని దర్శించుకున్న జిల్లా సమన్వయకర్త పద్మజ దంపతులు



**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** పట్టణంలో కాలంగి నది ఒడ్డున వెలసి ఉన్న తెలుగు తమిళ ఆరాధ్య దైవం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి భక్తుల కొంగు బంగారం దక్షిణ ముఖ కాళీ శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి తల్లిని గురువారం ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల సమన్వయకర్త పద్మజ దంపతులు దర్శించుకున్నారు వీరికి ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి బి ప్రసన్నలక్ష్మి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులచే ఆశీర్వచనములు చేయడం జరిగింది.

**చెంగాళమ్మ సేవలో కేంద్ర మంత్రిత్వ శాఖ సలహాదారుడు జి. సతీష్ రెడ్డి :** శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరీ అమ్మ వారిని దర్శించు కునేందు కేంద్ర మంత్రిత్వ శాఖ సలహాదారు, ఏరోస్పేస్, డిఫెన్స్, మాన్యు ఫ్యాక్చరింగ్, హబ్ ) జి. సతీష్ రెడ్డి, గురవారం శ్రీ. చెంగాళమ్మ ఆలయానికి వచ్చేశారు. వీరి కి ఆలయ సహాయక కమీషనర్ ప్రసన్న లక్ష్మి ఆలయ సాంప్రాదాయ పద్దతిలో వేద పండుతుల. మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు జరిపించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయంసి. చైర్మన్. ఆకు తోట రమేష్, కర్లపూడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు మేనేజర్లతో సూళ్లూరుపేట సీఐ సమావేశం



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అన్ని బ్యాంకు మేనేజర్లతో గురువారం సూళ్లూరుపేట సీఐ ఎం మురళీకృష్ణ సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ఇటీవల హిందూపూర్ లో జరిగిన బ్యాంకు దొంగతనం నేపథ్యంలో, తడ మరియు సూళ్లూరుపేటలో గల 16 బ్యాంకుల మేనేజర్ లతో సమావేశం నిర్వహించి అనంతరం బ్యాంకులను సందర్శించి అక్కడ అలారం పనితీరు, సి సి కెమెరాలు, గార్డ్ ల పని తీరుని పరిశీలించి వారికి కొన్ని సూచనలుఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సై కే కొండయ నాయుడు మరియు బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ప్లాట్లు లేఔట్లు క్రమబద్ధీకరించుకోవలి

**- మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని అనుమతులు లేని ప్లాట్లు లేఔట్లు క్రమబద్ధీకరించుకోవాలని చివరి అవకాశం కల్పిస్తున్నట్లు కమిషనర్ మధుసూదన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు లేఅవుట్ లోకొనుగోలు చేసిన ప్లాట్లను రెగ్యులైజేషన్ చేసుకోవడానికి మూడు నెలల లోపల ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలన్నారు అట్లు క్రమబద్ధీకరణ చేసుకోని ఎడల సదరు అనధికార లేఔట్ లో ఎటువంటి భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేయబడవన్నారు.

# బలిజ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

**- బలిజ కమ్యూనిటీ భవన ప్రహరీ గోడ నిర్మాణానికి రూ 30లక్షలు**

**- భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్. మునిరత్నంలు, డాక్టర్ సురేష్ బాబు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణం, చిలేపల్లి పరిధిలోని పలార్లపల్లిలో బలిజలకు కేటాయించిన స్థలంలో కుప్పం శ్రీ కృష్ణ దేవరాయల బలిజ సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రహరీ గోడ నిర్మాణానికి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, డాక్టర్ సురేష్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ కమ్యూనిటీ భవన నిర్మాణానికి కేటాయించిన భూమి అన్యాక్రాంతకం కాకుండా ప్రహరీ గోడ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కడ నుండి రూ.30 లక్షల నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. బలిజ కమ్యూనిటీ భవన ప్రహరీ గోడ నిర్మాణం తర్వాత.. త్వరలోనే బలిజ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సాంక్షన్ చేయడానికి ప్రభుత్వం తరపున సహకారం ఉంటుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.అన్ని ప్రభుత్వం కోసమే ఎదురుచూడకుండా.. బలిజ సామాజిక వర్గంలో ఉన్నత స్థాయిలో ఉన్నవారు.. పది మందికి సహాయం చేయాలన్న ఆలోచన ఉన్నవారు చాలా మంది ఉన్నారని..అలాంటి వారి సహాయం కూడా తీసుకొని అటు ప్రభుత్వం ఇటు దాతలు సహకారంతో బలిజ కమ్యూనిటీ భవన నిర్మాణాన్నీ అద్భుతంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,నియోజకవర్గ బలిజ సంఘం అధ్యక్షులు గోపీనాథ్, మంజునాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, రూరల్ బలిజ సంఘం అధ్యక్షులు వెంకటేష్, ఆర్ఆర్ రవి,నాను, ఉమాపతి నాయుడు, సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్ట్ అధ్యక్షులు ప్రభాకర్, చలపతి, సోమశేఖర్, మాజీ సర్పంచ్ డీకే పల్లి మణి, అనిమిగానిపల్లి ఆర్ముగం, లక్ష్మీపురం లోకేష్, హరి, మహేష్ మహిళలు త్రిలోక్ భాగ్యలక్ష్మి, అనసూయమ్మ, శివ రాయల్, లోకేష్ రాయల్, అభిలాష్ కుప్పం నియోజకవర్గ బలి సంఘం నేతలు పాల్గొన్నారు.





## ఆధునిక వ్యవసాయ పరికరాల వినియోగంపై అవగాహన

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆధునిక వ్యవసాయ పరికరాల వినియోగం పై అవగాహన కార్యక్రమం చిత్తూరు మండలం లోని తుమ్మెద గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ పరిక్షణ సంస్థ అనంతపురం వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరాలకు అనుగుణంగా యంత్రములు ఎంపిక, మరమ్మతులు ఉపయోగపడే విధానాలు, యంత్రముల వినియోగంపై అవగాహన ఇవ్వడం జరుగుతుందని, బి.ఇ.ఎస్ అనుగుణంగా దేశంలో ఉత్పత్తి అవుతున్న వివిధ యాంత్రికరణ పనిముట్లు మన్నికను పరీక్షించి వినియోగదారులకు నాణ్యమైన పరికరాలు అందేటట్లు చూడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డెవలప్మెంట్ అధికారి గుణశేఖర్ రెడ్డి, ఎస్ ఆర్ టి యం టి టి ఐ అధికారి భాస్కర్, చిత్తూరు మండల వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాల్ తో పాటు తొమ్మిది మంది మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.





## డ్రైనేజీ సమస్యకు సమగ్ర పరిష్కారం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కుప్పిగాని పల్లి పంచాయతీ రైల్వే స్టేషన్ క్రాస్ వద్ద సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మండల అధ్యక్షులు బాబు నాయుడు గురువారం నాడు డ్రైనేజీ ప్రారంభించి రైల్వే స్టేషన్ ప్రజలకు శాశ్వత పరిష్కారాన్ని చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో డ్రైనేజీ సమస్య అనేది ఒక సాధారణ సమస్య కానీ తీవ్రమైన మురుగునీరు నిలిచిపోవడం వల్ల దుర్వాసన, దోమల బెడద, వ్యాధులు వ్యాప్తి చెందడం వంటివి జరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అనేక అనారోగ్య సమస్యలను కూడా ఈ మధ్య కాలంలో మనం చూస్తున్నామని వాటన్నింటినీ కూడా దూరం చేయాలంటే సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయగలిగితే ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం లభిస్తుందని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం 10 లక్షల రూపాయల వ్యాయంతో డ్రైనేజ్ పనులను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ చంద్ర, మండల జడ్పిటిసి కృష్ణమూర్తి, సర్పంచ్ రామ్మూర్తి, సింగర్ విండో చైర్మన్ రమేష్, మంజు,సుబ్బు, రామచంద్ర, చంద్రప్ప, సీనప్ప, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 10 మంది ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

**- ఒక్కొక్కరికి రూ.6 లక్షల జరిమానా**

**- సంచలన తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన 10 మంది స్మగ్లర్లు ఒక్కొక్కరికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 59/2019 కేసులో 10 మంది ముద్దాయిలు అరెస్టయ్యారు. వీరు తమిళనాడు లోని తిరువన్నామలై, వేలూరు జిల్లాలకు చెందిన 1. సి. విశ్వనాథన్, 2. డి సేతు, 3. డి. రమేష్, 4. ఎం. సంపత్, 5. వి.రత్నం, 6. ఎం. బూఛాయాన్, 7. జె. కుమార్, 8. సి. ప్రభు 9. ఎం. సురేష్, 10.. సి.రామర్ కాగా, వీరు ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పెరుమాల్లపల్లి బీటు, టీపెన్ పాలెం సెక్షన్ ఎస్వీఎన్పీ డివిజన్ లో పట్టుబడ్డారు. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి 10 మంది స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టుకు హాజరు కానీ ప్రభు అనే ముద్దాయికి నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు 9 మందిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

## హిట్లర్ పరిపాలన వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే

**- తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** హిట్లర్ పరిపాలన తెచ్చింది జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబునాయుడు కాదు భూమన కరుణాకర్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మసులుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండల సభ్యులు ఏం. సుబ్బయ్య వైయస్సార్ పార్టీ నాయకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 దాకా ఈ రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చింది వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుపతిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను ఆరోజు శాసన సభ్యులుగా ఉన్నటువంటి భూమా కరుణాకర్ రెడ్డి. చిత్రహింసలు గురిచేసి ప్రతి ఒక్కరు పైన బైండోవర్ కేసులు పెట్టి. మర్డరులు కెసులు పెట్టి అత్యా నేరాలు పెట్టి అరెస్టు చేశారు. ఎంతోమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులను జైల్లో పెట్టారు. ఈరోజు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మీరు చెప్తా ఉంటే చాలా సిగ్గు చేటుగా ఉంది భూమన కరుణాకర్ రెడ్డి ఒక్కసారి మీరు వెనక్కి వెళ్లి చూసుకుంటే చాలా మంచిది. ఇంకొకసారి చంద్రబాబు నాయుడు గురించి గానీ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం గానీ గురించి గానీ తప్పుగా మాట్లాడితే మేము కూడా ఊరుకునేది లేదు అని ఏం సుబ్బయ్య తెలిపారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చత్తీస్‌గడ్ రాష్ట్రం వసంత్ విహార్ బిలాస్పూర్లోని బత్రాయ్ ఇండోర్ స్టేడియం వేదికగా గత నెల 26 నుంచి 29వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి గ్రాప్లింగ్ (కుస్తీ) పోటీలలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు బంగారు, వెండి, కాస్య పతకాలను సాధించారు. జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థినులను ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి గురువారం అభినందించారు. ఇదే స్ఫూర్తితో కళాశాలలకు, టీటీడీ సంస్థకు మరింత పేరుప్రతిష్టలు తేవాలని విద్యార్థులను ఆకాంక్షిస్తూ కోచ్ సాయి సమితిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు సౌమ్య బంగారు, కాస్య పతకాలు సాధించగా, ఆర్ లావణ్య వెండి పతకం, ఆర్ దీపిక, శశిరేఖ, దీక్ష, పూజ, పూజశ్రీ, వైష్ణవి, కాంస్యం పతకాలు సాధించారు.

## ఇంటర్ అడ్మిషన్లకు మళ్లీ గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, హైస్కూల్ ప్లస్, ఎయిడెడ్, రెసిడెన్షియల్, సోషియల్ వెల్ఫేర్, మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాల గడువును ఈనెల 11వ తేదీ వరకు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసిందని ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని జూనియర్ కళాశాలలో పలు కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్లకోసం విద్యార్థులు నేరుగా అయా కళాశాలను సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అకడమిక్ పుస్తకాలతో పాటు ఎంసెట్, నీట్ మెటీరియల్స్‌ను ఉచితం పంపిణీ చేసి నాణ్యమైన విద్యను అందిస్తోందని తెలిపారు. కాగా ఇప్పటికే పలు మార్లు అడ్మిషన్ల గడువు పొడిగించినా కొన్ని కళాశాలలో సింగిల్ డిజిట్ ప్రవేశాలు జరగడంతో ప్రభుత్వం గడువును మరో సారి పొడిగించిందని తెలియజేశారు.

## ఎన్ఆర్ పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నాగ సౌజన్య బాధ్యతలు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎన్.ఆర్.పేట పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా నియమితులైన నాగ సౌజన్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం స్టేషన్‌లో ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. సిబ్బందితో సమావేశమైన ఆమె, స్టేషన్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు చురుకుగా, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పని చేస్తానని చెప్పారు. నాగ సౌజన్య గతంలో చిత్తూరు మహిళా పోలీస్‌స్టేషన్‌లో సేవలందించారు. ఆమె క్రమశిక్షణతో కూడిన పని తత్వం, ప్రజలతో సమన్వయం, సమస్యలపై స్పందనాత్మక దృష్టితో ఉండటం ద్వారా మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంతో తెలంగాణ వాసి మృతి



**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** అనుమానాస్పదంతో తెలంగాణ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా కు చెందిన కొండల్ గౌడ్ (35) పాలసముద్రం మండలం హోట్సన్ డైరీలో మేనేజర్ గా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి అంకనపల్లి డైరీని ద్విచక్ర వాహనంలో తనిఖీ చేసి తిరిగి వస్తూ, ద్విచక్ర వాహనాన్ని నిలిపి ఓ చెంత చెట్టు దగ్గర, అదుపుతప్పి పాడుబడ్డ బావిలో పోయాడు. స్థానికులు బుధవారం సాయంత్రం పాడు పడ్డ బావి పక్కనే ద్విచక్ర వాహనం ఉండడం చూసి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం గురువారం ఎవరో ఒక వ్యక్తి బావిలో పడి చనిపోయినట్లు గుర్తించి, గురువారం ఫైర్ సిబ్బంది వచ్చి బావిలో ఉన్న మృతదేహానికి వెలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కలంకారి కల ఎంతో అద్భుతంగా ఉంది

**- బానోదయ కలంకారి వస్త్రాలు అద్భుతం..**

**- వస్త్రాలు పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల, హస్తకళల చైర్మన్ పసుపులేటి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శుఖబ్రహ్మ ఆశ్రమం వద్ద భానోదయ కలంకారి 15 వ వార్షికోత్సవాలు సందర్భంగా భానోదయ కలంకారి యాజమాన్యం పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ హస్తకళలు అభివృద్ధి చైర్మన్ పసుపులేటి పాల్గొన్నారు. వారిని భానోదయ కలంకారి యాజమాన్యం కలంకారి సంఘాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కలంకారి కళాకారులు చేస్తున్న కలంకారి నైపుణ్యాన్ని ముఖ్య అతిథులకు చూపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో భానోదయ కలంకారి చేస్తున్న కలంకారి కల ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు. శ్రీకాళహస్తికి తల మాణికమైన కలంకారి కలలు యొక్క ఖ్యాతిని దశ దిశల చేస్తున్న భానోదయ కలంకారి యాజమాన్యానికి సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదేవిధంగా కలంకారి కళాకారులు తమ నైపుణ్యం మరింత ఇనుమడింపజేసి కలంకారి కలలు దేశ విదేశాల్లో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- మహిళలకు ఈ - సైకిళ్ళు పంపిణీ చేసిన**

**- మండల పార్టీ అధ్యక్షులు ప్రేమకుమార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ కుమార్ తెలిపారు.కుప్పం పట్టణం వెలుగు సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు ప్రేమ్ కుమార్ మహిళలకు ఈ - సైకిళ్ళను అందజేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ప్రేమకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎంతమందికి ఈ సైకిల్స్ కావాలన్నా వారందరికి అందించడం జరుగుతుందన్నారు.ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చెందాలనే దృఢ సంకల్పంతో.. పేద కుటుంబాల భవిష్యత్తును మార్చడానికి ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియం చంద్రశేఖర్, మండల సమాఖ్య సిసిలు, మండల మహిళా అధ్యక్షురాలు వసంతమ్మ, వళ్లియప్ప, అన్నాదొరై, మొదలైన వారు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు నూరు శాతం పూర్తి చేయాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో ఆధార్ నమోదు ప్రక్రియ నూరు శాతం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఎల్ పురుషోత్తం కోరారు. గురువారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు ప్రక్రియ గురించి సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సున్నా నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆధార్ నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికీ ఆధార్ నమోదు చేయని పిల్లలకు జనన సర్టిఫికెట్లతో నమోదు చేసుకునేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డు ప్రాధాన్యతను కింది స్థాయి అధికారులు తెలియజేసి ఆధార్ ప్రక్రియ నూరు శాతం పూర్తయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన చిత్తూరు డివైఇఓ



**యాదమరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు డివై.ఇ.ఓ ఇందిర యాదమరి మండలం లోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ సందర్శించి నట్లు హెచ్ఎం, ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత గురువారం తెలిపారు. సుమారుగా రెండు గంటలు పైగా పాఠశాలలో ఉండి పదవతరగతి విద్యార్థులతో ముచ్చటించి వారినోట్స్ పరిశీలించడం, మధ్యాహ్నం భోజనం పరిశీలించి భోజనం రూచి చూసారు. అలాగే పిల్లల డైనింగ్ హాల్‌లో భోజనాలు చేయడం, భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుల తో సమావేశమై టీచర్స్ హ్యాండ్ పుస్తకాలు చూసి సంతృప్తి వ్యక్తం చేసి నారు. పదవ తరగతి ప్రత్యేక తరగతుల అవశ్యకతను తెలిపారు. పాఠశాల వాతవరణం అహ్లాదకరంగా ఉన్నదని రాబోవు పదవ తరగతి పరీక్షల్లో 590 మార్కులు రావడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులను నిరంతం చదివించి, ఉత్తమ విద్యార్థులుగా తయారు చేయవలసిన బాధ్యత తీసుకోవాలి అనితెలిపినారు.

## చెంచు రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే తాటిపత్తి సంచిరెడ్డి అనారోగ్యం కారణంగా తిరుపతిలో సంకల్ప హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా చెంచు రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు గురువారం హాస్పిటల్ పరామర్శించారు, చెంచురెడ్డి త్వరగా కోలుకుంటాడని డాక్టర్ తెలిపారు. శ్రీజ్ఞాన ప్రసూ నాంబ, స్వామి వారి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయపడ్డారు. వెదురు కుప్పం మండలం ఆలమడుగు గ్రామానికి చెందిన నాగరాజు రెడ్డి, కొత్తపల్లి చెన్నయ్య ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంలో ఎరువులు కోసం పల్లిపట్టు నుండి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ప్రమాదం జరిగింది. గాయపడిన వారిని దానికి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## శాస్త్రోక్తంగా మహాభారత ఉత్సవాలకు ధ్వజారోహణం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని ఎన్ఆర్ కమ్మపల్లి మహాభారత ఉత్సవాలకు గురువారం వేకువ జామున పుష్పరాంశమునందు శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ముందు రాత్రి ద్రౌపతి మాత శ్రీకృష్ణ పంచ పాండవుల ఉత్సవ మూర్తులతో పాటు పోతురాజుల విగ్రహాన్ని మంగళ వాయిద్యాల మధ్య పంబల మేళాలతో ఆలయం నుంచి నిలువురాళ్ల కమ్మపల్లి గ్రామంలోకి తీసుకొని వెళ్లారు. సంప్ర దాయ బద్ధంగా గ్రామ పెద్ద లెక్కామర్కండయ నాయడు, నాగమ్మల కుటుంబ సభ్యులు హేమంత్ నాయుడు దంపతులచే అమ్మవారికి వడిబాల కట్టారు. ఆనవాయితీ ప్రకారం ఉత్సవాలకు ముందు ఈ తంతు జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. అక్కడ నుంచి ఆలయ ధర్మకర్త నడవలూరు సంపత్ పిళ్ళట్ల, మణెమ్మ కుమారులు రమేష్ బాబు అరుణాదేవి, రజనీకాంత్ లత,కిరణ్ కుమార్ శుభ దంపతులు 59 వ మహాభారత ఉత్సవ ఉత్సవాల ధ్వజారోహణ కార్యక్రమానికి ఉభయదారులుగా వ్యవహరించారు. ప్రధాన అర్చకులు హరి ఆచార్యులు, అరవింద ఆచార్యులు,రామ్మూర్తి ఆచార్యుల బృందం వేదమంత్రాలతో గోవింద నామ స్మరణల మధ్య వేకువజామున ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్రౌపతి మాతకు పట్టు పీతాంబరాలను ధరింపజేసి నానావిధ పరిమళ పుష్పాలతో సింగారించి విలువైన ఆభరణాలతో అలంకరించారు. మధ్యాహ్నం జోష్య భాగవతారిణిచే వ్యాస జననం హరికథ గానం చేయబడింది.రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు శ్రీకృష్ణ జననం కంసక వధ పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.గ్రామానికి చెందిన నాదెళ్ల మోహన్ నాయుడు, గుంటూరు శ్రీనివాసుల కుటుంబ సభ్యులు మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఆలయమంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో దేవతామూర్తుల విద్యుత్ కట్ అవుట్లతో తేదీప్యమానంగా అలంకరించారు.గ్రామ పెద్దలు, దివంగత ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వెంకటరత్నం ఆచార్యుల వారి శిష్య బృందం, ఘనాచార్యులు బటాచార్యులు అందరూ ఈ కార్యక్రమంలో కంకణదారులై పాల్గొన్నారు. 11 రోజులపాటు ఈ మహాభారత ఉత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు వివరించారు.

# నేటి నుంచి 7 వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1వ తేది నుంచి 7 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ప్రాజెక్టు అంగన్వాడి స్థాయిలో నిర్వహించారని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వసంత బాయి తెలిపారు. తల్లిపాల వారోత్సవం ప్రాధాన్యత శిశువుల ఆరోగ్యం అభివృద్ధికి తల్లి పాలివ్వడం కీలకం తల్లులకు కూడా గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. శిశువులకు ఆరోగ్య ప్రయోజనాలు సరైన పోషణ శిశువుల ఆరోగ్యకరమైన పెరుగుదల అభివృద్ధికి అవసరమైన పోషకాల యొక్క సరైన సమతుల్యతను తల్లి పాలు అందిస్తాయి. దీనిలో ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు ఖనిజాలు శిశువులకు సరిగ్గా సరిపోయే నిష్పత్తిలో ఉంటాయి. రోగనిరోధక వ్యవస్థ మద్దతు: తల్లి పాలలో యాంటీబాడీలు రోగనిరోధక శక్తిని పెంచే కారకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి శిశువులను అంటువ్యాధులు వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి. శ్వాసకోశ అంటువ్యాధులు, జీర్ణశయాంతర అంటువ్యాధులు ఆకస్మిక శిశు మరణ సిండ్రోమ్ (ఎస్ఐడిఎస్) యొక్క తక్కువ ప్రమాదం తల్లి బిడ్డ కు పాలు ఇవ్వడంలో ఉంది.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**– రూ.20.40 లక్షల చోరీ సొత్తు రికవరీ – పరారీలో ఇద్దరు నిందితులు**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పుత్తూరు పోలీసులు అంతర్రాష్ట్ర దొంగల ముఠాపై విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 190 గ్రాముల బంగారు ఆభరణాలు, 2.3 కిలోల వెండి వస్తువులు, రెండు పల్సర్ మోటార్‌సైకిళ్లు, దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం విలువ రూ.20.40 లక్షలు. పుత్తూరు డీఎస్పీ రవికుమార్, సీఐ రవీంద్ర ఆధ్వర్యంలో పుత్తూరు, కెవీబీ పురం, పిచ్చాటూరు ఎస్సైలు, జిల్లా క్రైమ్ సిబ్బంది సమన్వయంతో ఆపరేషన్ చేపట్టారు. నిందితులపై ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో 50కి పైగా దొంగతన కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పుత్తూరు, చంద్రగిరి, నెల్లూరు, ఏర్పేడు పరిధిలో జరిగిన పలు కేసులు ఛేదించబడ్డాయి. ఇంకా ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా వారిని పట్టుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# తల్లి పేరుతో చెట్టు నాటి తల్లి ప్రేమను చాటుదాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి ఎన్‌సిసి క్యాడెట్ తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటుతూ, ప్రకృతి పరిరక్షణకు కృతజ్ఞతగా తల్లుల పట్ల ప్రేమను చాటుదామని 2 ఆంధ్ర ఇంజినీర్ కంపెనీ ఎన్‌సిసి అధికారి పిలుపునిచ్చారు. శ్రీవెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాలకి చెందిన 56 మంది ఎన్‌సిసి క్యాడెట్లు, 2 ఏపీ ఇంజినీర్ కంపెనీ ఆధ్వర్యంలో తల్లి పేరుతో ఒక మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి 2 ఆంధ్ర ఇంజినీర్ కంపెనీకి చెందిన



ఎన్‌సిసి అధికారి ముఖ్య అతిథిగా హాజరై, క్యాడెట్లను ప్రోత్సహించారు. ఎసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ మాట్లాడుతూ "ఒక చెట్టు తల్లి పేరుతో చేపట్టిన కార్యక్రమం విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణతో పాటు మాతృభక్తిపై భావనను పెంచుతుందన్నారు. ఇది నిజమైన నైతిక విలువల ఆచరణగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు నివాళి అర్పించడమే కాక, పచ్చదనాన్ని ప్రోత్సహించే సందేశాన్ని సమాజానికి అందుతుందని తెలియజేశారు. అనంతరం సామూహికంగా ఎన్సిసి క్యాడెట్లు ఫోటోలు, జాతీయ గీతాలు ప్రకృతి పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. నినాదమైన "ఏకత శాసనం"కి అనుగుణంగా ఈ కార్యక్రమం దేశ సేవలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు.

# కన్నుల పండుగగా రాజగోపుర కుంభాభిషేకం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీకళ్యాణ వీరభద్రస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన రాజగోపురానికి మహా కుంభాభిషేక వేడుకలు కన్నుల పండుగగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా రెండో రోజు గురువారం ఆలయంలో ప్రధాన అర్చకులు, ఆలయ ధర్మకర్త ఇందూరు రవికుమార్ ఆధ్వర్యంలో అర్చకులు మల్లికార్జున, సుబ్రహ్మణ్యం, యోగేశ్వరయ్య, బాలాజీ చంద్రశేఖర్ ,రాంప్రసాద్, శ్రీనివాసులు, షణ్ముగం, రాజాగుణశేఖర్,మునిరామయ్య, అయ్యప్ప, ఈశ్వరయ్య వెంకటేశులు తదితరుల బృందం శాస్త్రోత్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉదయం 6 గంటలకు గణపతి,గురు, సూర్య పూజ, సుమంగళి పూజ,అష్టదిక్పాలక పూజ, విగ్రహాల అష్ట బంధనం,గోపుర కలసాల ప్రతిష్ఠ, రెండవ కాలయాగశాల పూజ,హోమం తదితర పూజ క్రతువులను నిర్వహించిన తర్వాత మహాద్వీపారాధన చేశారు.సాయంత్రం నాలుగు గంటలకు సుహాసిని పూజ,కన్యపూజ,మూడవ కాలయాగశాల పూజ, హోమం వంటి పూజ జరిపించారు.మహా కుంభాభిషేక వేడుకల్లో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదలను పంపిణీ చేశారు.

# చెత్త నుండి సంపద తయారు చేయాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ప్రజలు చెత్త నుండి సంపద తయారు చేసేందుకు సహకరించాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, రొంపిచెర్ల క్రాస్‌లో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా గ్రీన్‌అంబాసిడర్ల ద్వారా చెత్త బండిలో వేసి డంపింగ్ యార్డు లకు తరలిస్తారన్నారు. వీటి ద్వారా ఎరువులను తయారు చేసి విక్రయించి, వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలి

**– అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త వెంకటరమణ**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలని అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన లీడర్‌షిప్ శిక్షణా కార్యక్రమం గురువారం నగరం లోని స్థానిక దుర్గానగర్ కాలనీలో గల సి ఎంఎస్ఎస్ఎస్ కార్యాలయంలో ముగిసింది. పాఠశాల నిర్వహణలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరం నిర్వహించబడింది. ఈ ముగింపు కార్యక్రమానికి అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, ఉపాధ్యాయుల లోపలి నాయకత్వాన్ని వెలికితీసేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు అయిన గణపతి, అసిస్టెంట్ ఎ.ఎం.ఒ సుభాషిణి హాజరై ఉపాధ్యాయులను అభినందించారు. శిక్షణా శిబిరంలో



ఉపాధ్యాయుల చురుకైన భాగస్వామ్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ శిక్షణలో పాఠశాల నాయకత్వం, బృందం నిర్వహణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, తరగతి నిర్వహణ, సమగ్ర విద్య వంటి అంశాలపై చర్చలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం అమలుపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి,ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను విడుదల చేయనున్న కేంద్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 ఇవ్వనున్న ప్రభుత్వం ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ఇవ్వనున్న ప్రభుత్వం మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదలరాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మొదటి విడత కింద రూ.831.51 కోట్లు రైతుల ఖాతాలో జమచేయనున్న కేంద్రం ఆగస్ట్ 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

# పౌరహక్కులపై అవగాహన

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు యానాది కాలనీలో మండల స్థాయి అధికారులు పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తహశీల్దార్ రమేష్ ప్రభుత్వ చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. శాఖల వారి అధికారులు యానాదివాసులకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులను వివరించారు. సమస్యలు ఏవైనా ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించడంతో తమ ఇళ్లపై చెట్లుకొమ్మలు తీసివేయాలని యానాది కాలనీవాసులు రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ విషయంపై స్పందించిన ఇన్చార్జి తహశీల్దార్ రమేష్ రెండ్రోజుల్లో చింత కొమ్మలు తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, ఇన్చార్జి ఎంపీడీవో శారదాదేవి, ఎంఈఓ గోపాల్ రెడ్డి, ఏపీఎం నీరజ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కల్పన, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, వీఆర్వో శివ, సీసీ లు కొండారెడ్డి, బాలునాయక్, పవన్, నాయకులు నాగేశ్వరరావు, రామచంద్ర, మంజు, ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు మంజునాథ్, తిప్పన్న, జయరాం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపుకు విశేష స్పందన



**వి.కోట, మేజర్‌న్యూస్:** పట్టణ పరిసర ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ వికోట గ్రేటర్ వారిచే అరుదైన గుండె జబ్బుల, క్యాన్సర్ వ్యాధులకు సంబంధించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. గురువారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణలో ప్రతిష్ఠాత్మక బెంగళూరుకు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందంచే జరిగిన ఈ వైద్య శిబిరానికి ప్రజలనుంచి విశేష స్పందన లభించినట్లు అధ్యక్షుడు డా.ఏకే తమీమ్ ఖాన్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపుకు మొత్తం 241 మంది హాజరై వివిధ రకాల వైద్య పరీక్షలు చేసుకున్నారని వారిలో 24 మంది శస్త్రచికిత్సలకు రెఫర్ చేయబడ్డారని కార్యదర్శి ఇంద్రేష్ యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ జిఈటీ మెంబర్ డా.సురేంద్ర గౌడ, నాగరాజేంద్ర, జోనల్ ఛైర్ పర్సన్ ధీరజ్,లోకేష్, ఎమ్మివో చంద్రశేఖర్,డా.ప్రవీణ్,వైస్ ప్రెసిడెంట్ తుకారామ్,కృష్ణమూర్తి , రమేష్ బాబు, చెనారం, రామ్మూర్తి,శంకర్,వైదేహి వైద్య బృంద సభ్యులు పాల్గొన్నారు.

# 11 నుంచి మూడు రోజుల పాటు గంగమ్మ జాతర

**– ఈనెల 5న గంగమ్మ జాతరకు చాటింపు**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట గంగమ్మ జాతర ఈ నెల 11 నుంచి 13కి వరకు జరగనున్నాయి అని రేణిగుంట గంగమ్మ గుడి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల ఐదవ తేదీ మంగళవారం రాత్రి చాటింపుతో మొదలవుతుంది అని జాతర మహోత్సవాలకు తేదీలను ఖరారు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ రేణిగుంట గంగ జాతర మహోత్సవాలు ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారంతో గంగ జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు సదాశివరెడ్డి, జ్యోతి నారాయణ, లక్ష్మణ్ రెడ్డి, ఉమేష్, రావణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తడ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**తడ, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ నేడు మండలంలోని ఇరకం దీవి నందు పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి, ఇరకం లోని ప్రజలతో వివిధ సమస్యల గురించి చర్చించనున్నట్లు పై కార్యక్రమానికి అన్ని శాఖల డివిజనల్ లెవెల్ అధికారులు, తడ మండలానికి సంబంధించిన మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు అందరూ హాజరు కావలసిందిగా సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఈ కిరణ్మయి తెలిపారు.



# అంగన్వాడీ వర్కర్ల పని భారం తగ్గించండి



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల నందు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులతో కలసి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం ఇచ్చి,నిరసన తెలియజేశారు. అంగన్వాడి వర్కర్లకు ఇప్పటికే పని భారం ఎక్కువగా ఉందని, ఫోన్లలో రకరకాల సర్వేలతో, రకరకాల పనులతో పిల్లలకు చదువు చెప్పే సమయం లేకుండా పోతుందని, అదనంగా ప్రతినెల 1వ తేదీ ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కూడా మమ్మల్ని ఇవ్వమనడం దారుణంగా ఉందని తెలిపారు. మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి ఆగస్టు నెల ఒకటో తేదీ మాత్రమే పెన్షన్ పంపిణీ చేస్తామని అటు తర్వాత నుంచి మేము పెన్షన్ ఇవ్వమని తెలిపారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఎం హైమావతి, సిఐటియు నాయకులు కే లక్ష్మయ్య, సిహెచ్ సుధాకర్, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# రేపు డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత నాలుగు నెలలుగా నిరీక్షిస్తున్న డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈ మేరకు కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశమై నిర్ణయం తీసుకుంది. సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానంతోనే ఆఫ్లైన్, ఆన్లైన్ విధానంలో ధరఖాస్తులు ఆహ్వానించేందుకు అన్ని ఏర్పాట్లు తీసుకున్నట్లు సమాచారం. ఎట్టకేలకు డిగ్రీ ప్రవేశాలపై నోటిఫికేషన్ విడుదల చేసేందుకు నిర్ణయించడంతో నెలల తరబడి జిల్లాలో నిరీక్షిస్తున్న విద్యార్థులకు కాస్త ఊరట కలిగింది.

## నగరిలో రంగునీళ్ళు పైపులు లీక్ అవుతున్నా

# పట్టించుకొని మున్సిపల్ అధికారులు

- మున్సిపల్ త్రాగునీరులో కూడా కలుషితం ప్రజల ప్రాణాలతో చెలగాటం
- నగరిలో రంగునీళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**నగరి, మేజర్ న్యూస్:** నగరిలో రంగునీళ్ళు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్న అధికారులు మాత్రం నామమాత్రంగా రంగు అద్దక పరిశ్రమలుపైన నీటి కాలుష్యం పైన అధికారులు ప్రకటన నకు పరిమితం చేస్తూ చర్యలు తీసుకోవడం లేదు. ఒకపక్క కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు అందరూ రాజకీయ పార్టీలకతీతంగా రంగు అద్దక పరిశ్రమలు ద్వారా వెలువడే రసాయన నీటిని ఈటీపీ ప్లాంట్‌కి అనుసంధానం చేసి నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు, పోలిషన్ డిపార్ట్మెంట్ అధికారులు పరిష్కారం చేస్తామన్నా హామీ ఇస్తూ పూర్తిస్థాయిలో సమస్య పరిష్కరించడాని పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీనిపైన



ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది కార్మికులు కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని జననివాసానికి దూరంగా వారికి స్థలం కేటాయించి అన్ని పరిశ్రమలు అక్కడ మార్చడానికి చర్యలు చేపట్టాలని అధికార యంత్రం సిపిఐ పార్టీ కోరుతున్నది కొత్త పేటలోని భజన గుడి వీధిలో నడిరోడ్డు పైన రంగు నీళు ళ్ళ లీకేజీ అవుతున్న అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. కాబట్టి మున్సిపల్ అధికారులు సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రావాలని వెంటనే లీక్ అవుతున్నా రంగు నీళ్లను కట్టడం చేయాలనీ, సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది. లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ సిపిఐ పార్టీ నాయకులు భాష విజయ కుమార్ పాల్గొనారు.

## అసిస్టెంట్ రిజిస్ట్రార్లుగా పలువురి నియామకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్** ఎస్వీయూలో ఏఏఓలుగా పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు అసిస్టెంట్ రిజిస్ట్రార్లుగా తిరిగి పదవులు పొందారు. ఈ మేరకు గురువారం పదోన్నతులు పొందిన ఉద్యోగులు ఎస్వీయు వీసి అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఇందులో జితేంద్ర నాయక్, మహమ్మద్ రఫీ, కవిత, వెంకటరమణ, విజయ్‌కుమార్, సురేష్ , లోకనాథం ఉన్నారు.






## 5న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 5వతేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించేందుకు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లాలో గూడూరు, సత్యవేడు, పుత్తూరు, చంద్రగిరి, తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు ఆసక్తి గల విద్యార్థులు నేరుగా హాజరు కావచ్చని తెలిపారు.

## తిరుపతిలో రాయల్ చేనేత హస్తకళ ప్రారంభం



**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలో అందరికీ అందుబాటులో రాయల్ చేనేత హస్తకళ ప్రదర్శన మరియు అమ్మకం జనసేన నాయకులు కిరణ్ రాయలు గురువారం ఓం శివశక్తి కళ్యాణ మండపం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీ వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఇందులో పాత పట్టుచీరలు కొనుగోలు కలంకారి సారీస్ చీరలు డ్రస్సులు, పచ్చళ్ళు పిల్లలకు పెద్దలకు అందరికీ అవసరమైన ఆధునిక డిజైన్లతో అందరికి అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. అవకాశాన్ని తిరుపతి పరిసర ప్రాంత ప్రజలు సందర్శించి తమకు అవసరమైన వస్త్రాలను కొనుగోలు చేయడానికి వీలుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్వహికులు శ్రీకాంత్. జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థుకు అవగాహన ఉండాలి:డిఎస్పీ

**గూడూరు, మేజర్‌న్యూస్** విద్యార్థులు సైబర్ నేరాలపై ఇంటి వద్ద కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని డిఎస్పి గీత కుమారి పేర్కొన్నారు. గురువారం గూడూరు 2వ పట్టణ పరిధిలోని సెంట్ మేరీస్ జూనియర్ కాలేజీను సందర్శించి అక్కడి విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, శక్తి యాప్ ఉపయోగం, మరియు 112 నెంబర్ యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టనం సిఐ శ్రీనివాస్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



**బ్యాంక్స్ తనిఖీ భద్రతా సూచనలు**

గూడూరు 1 టౌన్ మరియు 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్‌లతో కలిసి, గూడూరు పట్టణ పరిధిలోని వివిధ బ్యాంక్స్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. బ్యాంకు సిబ్బందితో చర్చల బ్యాంకు బయట అమర్చిన కెమెరాలు తక్కువ సామర్థ్యం కలిగినవిగా ఉండడం గమనించబడింది. వీటిని అధిక నాణ్యత కలిగిన కెమెరాలతో మార్చాలని సిఫారసు చేశారు. అలారం వ్యవస్థ కేవలం ముగ్గురికి మాత్రమే కనెక్ట్ అయి ఉందని తక్షణ స్పందన కోసం పోలీస్ స్టేషన్‌కి కూడా అనుసంధానించాలని సూచించారు. అన్ని బ్యాంకులు, ఏటీఎంల వద్ద డే టైమ్‌లో గార్డులు ఉండడం లేదని తగిన భద్రతా సిబ్బందిని నియమించాలని సూచించారు. ఆమె వెంట ఒకటవ పట్టణ సిఐ శేఖర్‌బాబు, 2వ పట్టణ సిఐ శ్రీనివాసులు. ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.


**ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, చిత్తూరు.**

(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)

(Fully computerised CBS Bank)

RBI Licence No. RPCD (H) Coop/18/05.08.03/2011-12 Dt. 28/11/2012

ప్రతిరోజు బంగారు నగలపై ఋణ సదుపాయం కలదు

మరియు

సహకార బ్యాంకులో పొదుపు చేయండి - అధిక వడ్డీ పొందండి

**డిపాజిట్ల పై వడ్డీ రేటు**

| కాల పరిమితి | వడ్డీ రేటు |
|---|---|
| సేవింగ్స్ ఖాతాలకు | 4.00% |
| 7 రోజుల నుండి 14 రోజుల వరకు (లక్షకు పైబడి) | 4.75% |
| 15 రోజుల నుండి 45 రోజుల వరకు | 5.00% |
| 46 రోజుల నుండి 90 రోజుల వరకు | 5.25% |
| 91 రోజుల నుండి 179 రోజుల వరకు | 5.75% |
| 180 రోజుల నుండి 1 సంవత్సరం లోపు | 6.50% |
| 1 సం॥ నుండి 2 సం॥ల లోపు | 7.80% |
| 2 సం॥ల నుండి 5 సం॥ల లోపు | 6.50% |
| 5 సం॥లకు పైబడిన | 6.25% |

- ప్రతి డిపాజిట్ ఖాతాకు డిపాజిట్ ఇన్సూరెన్సు గ్యారెంటీ మరియు నామినేషన్ సౌకర్యం కలదు.
- 60 సం॥లు పైబడిన వారులకు సీనియర్ సిటిజన్స్ పథకం క్రింద 1 సం॥ ఆపై పొదుపు చేసే డిపాజిట్లపై 0.50% అధిక వడ్డీ లభించును.
- స్వల్ప అద్దెతో సేఫ్ డిపాజిట్ లాకరు సౌకర్యం మా బ్రాంచిల నందు కలదు.
- రైతు సంక్షేమమే ధ్యేయంగా మన బ్యాంకు నందు వ్యవసాయ అవసరాల నిమిత్తం పంట ఋణాలు, పాడి రైతుకు, పౌల్ట్రీ రైతుకు, పట్టుపురుగుల రైతుకు దీర్ఘకాలిక ఋణాలు, వ్యాపార అవసరాలకు క్యాష్ క్రెడిట్ సదుపాయం, జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలలో గృహఋణాలు, ఇతర ఆస్తుల తనఖా పై ఋణాలు, బంగారం పై ఋణాలు, వాహన ఋణం, స్వయం సహాయక సంఘాలకు మరియు వివిధ అవసరాలకు ఋణ సదుపాయం అందిస్తోంది.
- సాంకేతికంగా అభివృద్ధి దిశలో ఖాతాదారులకు అన్ని బ్రాంచీల నందు RTGS, NEFT, IMPS, UPI (Googlepay, Phonepe, etc.,) వంటి వేగవంతమైన ఫండ్ ట్రాన్స్‌ఫర్ సౌకర్యము, ATM ద్వారా తక్షణం నగదు పొందే సౌకర్యం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, DBT, APB, AEPSల ద్వారా ఆధునిక సాంకేతిక అవసరాలు తీర్చేదిగా బ్యాంకు తోడ్పాటునందిస్తోంది.

సి.శంకర్ బాబు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి — అమాస రాజశేఖర్ రెడ్డి, ఛైర్మన్

పూర్తి వివరములకు ... సంబంధిత బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించండి.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## రిజిస్ట్రార్‌కు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర పశు వైద్యశాల రిజిస్టర్ డాక్టర్ పి.రవికుమార్ పదవి విరమణ సందర్భంగా గురువారం వెటర్నరీ ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువుతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఉపాధ్యాయుల అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాంబాబునాయక్, సభ్యులు డాక్టర్.వినోద కుమార్, డాక్టర్ లక్ష్మికవిత, నవీన్, కుమర్, డా. సుష్మ, సూర్యనారాయణ ఉన్నారు.

## నవోదయ ఎంపిక పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా వలసల్లిలోని జవహర్ నవోదయ విద్యాలయలో 6వతరగ తిలో ప్రవేశానికి డిసెంబరు 13న జరిగే ఎంపిక పరీక్షకు ఆన్లైన్‌లో దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గీత తెలిపారు. ఆగస్టు 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడవు పొడించినట్లు ఆమె పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఉమ్మడి చిత్తూరుజిల్లాలో నివాసం ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 89199 56395, 70132 01138 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## విజయ గణపతి ఆలయ మహా కుంభాభిషేకం మహెూత్సవంలో కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తిరూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం విశాల లక్ష్మీ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ విజయ గణపతి దేవాలయ మహా కుంభాభిషేకం మహెూత్సవంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల యువజన అధ్యక్షులు నవీన్, ఆంటోనీ, పురుషోత్తం, మౌలా, పుట్టారెడ్డి, విజయ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ అన్నదానంలో పసిపిలేటి హరిప్రసాద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హస్తకళలు చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ శ్రీకాళహస్తి పట్టణం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ 55 వవారం అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ హస్త కళలు అభివృద్ధి చైర్మన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, పీఏసీ సభ్యులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ విచ్చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 55 వవారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాలు కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌ని జనసేన నాయకులు ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, పాల్గొనడం జరిగింది.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డంకా హమీద్ బాషా సేవలు మరువలేనిది

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని సిడి కండిగ పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెకండ్ గ్రేట్ ఉపాధ్యాయుడిగా పనిచేసిన దంకా హమీద్ భాష పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ప్రధానోపాధ్యాయ నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డంకా హమీద్ భాష ఆదర్శప్రాయుడని విలువలు కలిగిన వ్యక్తి అని కొనియాడారు ఆయన తన నిజ జీవితంలో నైతిక విలువలు పాటిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీత డంకా హమీద్ భాష మాట్లాడుతూ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ బస్టాండ్‌కు స్థలం కేటాయించాలి

**- ఎమ్మెల్యే ని కోరిన ప్రవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు...**

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో ప్రవేట్ బస్సుల కోసం ప్రవేట్ బస్టాండు కు స్థలం కేటాయించాలని ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా ప్రవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ కన్వీనర్ బొడుగు మునిరాజా యాదవ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు రూపేష్, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కమల్, ప్రధాన కార్యదర్శి భాషా, కోశాధికారి మల్లికార్జున, కార్యదర్శి మురళి ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కన్వీనర్ ముని రాజా యాదవ్, అధ్యక్షులు రూపేష్ లు మాట్లాడుతూ ప్రతిరోజు తిరుపతికి వందలాది ప్రైవేట్ బస్సులు రాకపోకలు కొనసాగిస్తుంటాయని, అయితే ప్రయాణికులు దిగడానికి ఎక్కడానికి బస్టాండ్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున కూటమి ప్రభుత్వం తమ అసోసియేషన్ అభ్యర్థనను మన్నించి వీలైనంత త్వరగా ప్రైవేట్ బస్సుల బస్టాండ్ కోసం స్థలం కేటాయిస్తే ప్రయాణికులకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. అందుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తమ విన్నపాన్ని సానుకూలంగా స్పందించారని, త్వరలో కార్పొరేషన్ అధికారులతో చర్చించి ప్రవేట్ బస్సుల బోర్డింగ్ కోసం స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



# సుపరి పాలన కార్యక్రమంలో గ్రామ సమస్యలు పరిష్కారం

**- టీడీపీ మండల అధ్యక్షులు పి నాగరాజు నాయుడు**

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో గురువారం మండలం చిందేపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సంవత్సరం కాలంలో టిడిపి ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి, రాష్ట్ర అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని గ్రామ ప్రజలకు తెలియజేసిన మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, పేరం ధనంజయులు నాయుడు, పున్నారావు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పార్థసారధి, రవి నాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, మునెయ్య. యూనిట్ ఎక్స్ ఎంపీపీ మురగయ్య, నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, ప్రతాప్, చంచుక్రిష్ణ, బాలసుబ్రహ్మణ్యం, రాజగోపాల్, సాయిరెడ్డి, మల్లి, కోటేశ్వర్రావు, గణేష్, చంద్ర, కేకే రమణయ్య, మునిరెడ్డి, సుబ్రహ్మణ్యం, మునెయ్య, సీతపతి ఆచారి, హంస, గౌరీ, గుణయాదవ్, రాచటి సుబ్రహ్మణ్యం , రాజశేఖర్, జయప్రకాశ్ నారాయణ, రాఘవేంద్ర, హరి, బాలాజీ, జి. సుబ్బు యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిందేపల్లి పంచాయతి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అడవిలోకి దారి సౌకర్యం లేకుండా కంకర తవ్వకాలు

**- గిరిజనుల ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్**




**సత్యవేడు, మేజర్ న్యూస్:** పివిపురం పంచాయతీ చమర్థకండ్రిగ గిరిజనులకు అడవిలోకి దారి సౌకర్యం లేకుండా కంకర తవ్వకాలు జరుపుతున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజవర్గ సిపిఐ కార్యదర్శి చిన్ని రాజ్ ఆరోపించారు.కంకర తవ్వకాలు వల్ల తలెత్తుతున్న ఇబ్బందులను తొలగించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద చమర్థకండ్రిగ గిరిజనులు ఆందోళన చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర, మురళి రైతు సంఘం నాయకులు ధనుంజయులు స్థానిక గిరిజన సంఘం నాయకులు శ్రీను,సుధాకర్ ఓబుల రాజు కండ్రిగ దళిత సంఘం నాయకులు చిరంజీవి రవి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం బస్సు సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు ఉపయోగించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ఎస్సీ బాయ్స్ స్కూల్ హాస్టల్ విద్యార్థులు స్కూల్ కి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. వారికి శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధం స్కిట్ నర్సింగ్ కాలేజ్ బస్సును పొద్దున స్కూల్ కి వెళ్లడానికి సాయంత్రం హాస్టల్ దగ్గర వదలడానికి ఏర్పాటు చేయాలని ఏఈఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి. మునిచందు మాట్లాడుతూ సమీకృత ప్రభుత్వ బాలుర వసతి గృహం ఎస్సీ హాస్టల్లో ప్రభుత్వం వసతులన్నీ కల్పించినప్పటికీ పాఠశాలలు వసతి గృహమునకు దూరముగా ఉండుటచేత తల్లిదండ్రులు తమ పిల్లలను వసతి గృహములో చేర్చుటకు ఆసక్తి చూపడంలేదు. దీనివల్ల వసతిగృహములో విద్యార్థులు కరువయ్యారు. హాస్టల్ లో విద్యార్థులు సంఖ్య పెంచడానికి వసతులు ఉపయోగించుకోవడానికి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్న స్కిట్ నర్సింగ్ కళాశాలకి సంబంధించిన వ్యాన్ ను ఉదయం స్కూల్ సమయం ప్రకారం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ నుండి ఆర్ పి బి ఎస్ హై స్కూల్. బాబు అగ్రహారం హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు, ఉదయం స్కూల్ దగ్గర వదలడానికి, స్కూల్ దగ్గర నుంచి హాస్టల్ దగ్గరికి తీసుకురావడానికి ఆ వెహికల్ నీ ఉపయోగించుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అంత పెద్ద బిల్డింగ్ నిరోపయోగంగా ఉండడం కూడా సబబు కాదని మీ దయతో ఈ పేద విద్యార్థులకు ఈ యొక్క సహాయం చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ గా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు శివ ,అభి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





## సుపరిపాలన కార్యక్రమంలో పట్టణ సమస్యలు పరిష్కారం

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడా వీధులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నాలుగు మాడ వీధుల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలు అభిప్రాయాలును శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జి విజయ్ కుమార్. రంగినేని చెంచయ్య నాయుడు. నాగమల్లి దుర్గాప్రసాద్. బీజే ప్రసాద్. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పుత్తూరు సిఐగా బాధ్యతలు స్వీకరించిన రెడ్డి శేఖర్



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో కొత్త సిఐగా రెడ్డి శేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కలికిరి నుండి బదిలీపై పుత్తూరుకు వచ్చారు. ఇంతకుముందు ఇక్కడ సిఐగా పనిచేస్తున్న సురేంద్రనాయుడు తిరుపతికి( వి. ఆర్ )బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానని, ఎటువంటి సమస్యలైనా నేరుగా తన వద్దకు తీసుకురావచ్చని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతో నేరాల నిర్మూలనకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్లలో గల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రధాన అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వయంభు వైష్ణవి దేవి, అభయ ఆంజనేయస్వామి, నాగ భైరవ మూర్తులకు విశేష అలంకరణ పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో వివిధ రకాలుగా పూజలు జరుగుతాయని అమ్మవారి అర్చన కార్యక్రమంలో పాల్గొని కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## వైకాపా ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** వైకాపా ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేస్తున్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పెద్ద ఎల్లకుంట్ల కొండయ్య గారి పల్లి, చింతమాకులపల్లి ,పుదిపట్ల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైకాపా గ్రామ కమిటీతోపాటు అనుబంధ కమిటీలను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాగభూషణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రుక్మిణమ్మ, మిద్దింటి శంకర్ నారాయణ, రవిచంద్ర రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,షంషేర్, వెంకటరెడ్డి, జంగాలపల్లి రమణ ,రమేష్ ,శేఖర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**




**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లోని ఛాంబర్ నందు గల వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, వ్యవసాయ శాఖ జెడి మురళి కృష్ణ, ఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమం నిర్వహణ కోసం సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్న దాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,11,628 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటి వరకు 2,04,971 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 6,644 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 13 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరుగుతుందన్నారు. అన్ని సచివాలయాల స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, “మన మిత్ర” వాట్సాప్ గవర్నెన్స్‌లోని “మీ స్థితిని తెలుసుకోండి” ఎంపిక ద్వారా రైతులు అర్హత మరియు అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చున్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్ ను బ్యాంకు అకౌంట్ కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయూలో పనిచేసి పదవీ విరమణ పొందిన సుమారు 67 మంది బోధనేతర ఉద్యోగులకు గురువారం సెనేట్ హాల్లో వీసీ అప్పారావు రిజిస్ట్రార్ భూపతి నాయుడు




ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి బోధనేతర సిబ్బంది నిరంతర కృషిపై ఆధారపడి వుంటుందన్నారు. బోధనేతర సిబ్బంది ఎంతో నైపుణ్యం కలిగిన వారు ఉన్నారన్నారు. విశ్వవిద్యాలయంలో ప్రతి సెక్షన్లో మార్గదర్శకాలు బోధినేతర సిబ్బంది చొరవతో సిద్ధమవుతాయన్నారు. విశ్వవిద్యాలయానికి బోధన, బోధనేతర సిబ్బంది రెండు కళ్ళు వంటివారని, అనేక రకాల కారణాలతో 2022 నుండి పదవీవిరమణ పొందిన వారికి సన్మానం జరగలేదని ఈ రోజు గతంలో పదవీ విరమణ పొందిన వారితో పాటు నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు గౌరవంగా సత్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, సుబ్రమణ్యం, డిప్యూటీ రిజిస్ట్రార్ చంద్రయ్య, సునీత విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై సమరం తప్పదు

**- సంక్షేమ హాస్టల్లో బాటలో మనం ప్రేమ కుమార్ హెచ్చరిక**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అరచేతిని అడ్డం పెట్టి సూర్యకాంతిని ఎలాగైతే ఆపలేరో అలాగే తలుపులకు తాళం వేయించి సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తాము మొదలుపెట్టిన హాస్టల్లో బాట యుద్ధాన్ని ఆపలేరని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ ఎస్వియూ అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్ స్పష్టం చేశారు. వైస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు సంక్షేమ హాస్టల్లో బాట కార్యక్రమంలో భాగంగా గురువారం నాలుగో రోజు నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్ లను వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో భేటీ అయ్యారు. వారితో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎవరు అధైర్య పడద్దని సమస్యలు పరిష్కారం కొరకు రాజులేనా పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సంక్షోభంలో కూరుకుపోయిన సంక్షేమ హాస్టళ్ల బండారం బయటపడి ఎక్కడ ప్రజాగ్రహం పెల్లుబుకుతుందోనన్న భయంతోనే కూటమి ప్రభుత్వం తమ కార్యక్రమాన్ని అడ్డుకుంటుందని ఆరోపించారు. తలుపులు మూసినా.. పోలీసు కేసులు పెట్టినా.. విద్యార్థులను కలవకుండా వారి సమస్యలపై పోరు బాట పట్టకుండా తమను ఆపడం ఎవరి తరం కాదని తేల్చి చెప్పారు. వైఎస్ఆర్సిపి చేపడుతున్న సంక్షేమ హాస్టళ్ల బాట, కూటమి ప్రభుత్వానికి భయం పుట్టిందన్నారు. మిగిలిన వాటిని సందర్శించి సంక్షేమ హాస్టల్లో దుస్థితిని శుక్రవారం జిల్లా కలెక్టర్ కు ఆధారాలతో వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ముని, రాజా, మహేష్, హేమంత్, మధు, జగదీష్ పాల్గొన్నారు.

# ఆభరణాలపై మలబార్ లో ప్రత్యేక ఆఫర్లు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వరలక్ష్మీవ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రకాశం రోడ్డులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో బంగారు, వజ్రాభరణాలపై ప్రత్యేక ఆఫర్లు కల్పించినట్లు ఆ షోరూం హెడ్ రిజేష్ తెలిపారు. పండుగ సందర్భంగా అన్ని బంగారు, ఆన్కట్ వజ్రాలు, రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30 శాతం ఫ్లాట్ తగ్గింపుతో అందించనున్నట్లు పేర్కొన్నారు. అదనంగా వజ్రాల విలువపై 30 శాతం తగ్గింపు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పండుగగకు ప్రాముఖ్యతను జోడించడానికి ఆలోచనాత్మంగా రూపొందించిన 100 శాతం జెన్యూన్ ఆఫర్లు ఆగస్టు 8వ తేదీ వరకు ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అభివృద్ధి సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

- 144 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ
- సుమారు 25 సంవత్సరాల కలను నిజం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ
- రోడ్డు నిర్మాణం పనుల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**ఓజిలి ,మేజర్ న్యూస్** అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.ఓజిలి మండలం మనవాలి 144 లక్షల రోడ్డు పనులను గురువారం రోజు సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ ప్రారంభించారు . ఈ సందర్భంగా గ్రామస్తులు మనవాలి గ్రామ సర్పంచ్ ముసులూరు వీరమ్మ కమలాకర్ బాబు ఎస్సీ సెల్ అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వంకాయలు మధు తదితరులు ఘనస్వాగతం పలుకుతూ పోలో వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు.పువ్వులతో ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మనవాలి గ్రామంకు మార్గం వచ్చిందని ఆయన అన్నారు మండలంలో మేనకూరు కంపెనీలకు ఎంతోమంది చిరుద్యోగులు మనవాలి రోడ్డు మార్గాన సగం ఓజిలి మండలం ప్రాంతం వాసులు ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి కంపెనీలలో పని చేసుకుంటూ బ్రతుకు జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు 25 సంవత్సరాలుగా నరకాన్ని తలపిస్తున్న ఈ రోడ్డు మార్గం ఎంతోమంది వర్షం పడినప్పుడు ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకుని ప్రయాణం సాగిస్తుంటే గత ప్రభుత్వం ఏమి పట్టనట్టు వారికి ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్న తీరు మీరు చూశారు అయితే కూటమి ప్రభుత్వం రాగానే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే ఈ మానవలి రోడ్డుకు నా బార్డ్ నుండి 144 లక్షల రూపాయలను నిధులు తీసుకొచ్చి ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన నా కుమార్తె నెలవల విజయశ్రీ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు గత ప్రభుత్వం చేసిన మంచి పనులను తీసేయకుండా వాటిని మరికొద్దిగా మెరుగులు దిద్దుతూ ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మనం కృతజ్ఞతలు తెలియజేయాలని ఆమె అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అసత్య ప్రచారాలను చేస్తున్నారని వాటిని ప్రజలు గమనిస్తున్నారని రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, యువ నాయకులు నెలవల రాజేష్, పార్థసారధి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్,సర్పంచ్ ముసులూరు వీరమ్మ, ఉపాధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి నల్ల మాకల.కమలాకర్ బాబు, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏపీఎం పద్మ,కోటేశ్వర రావు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి భారతమ్మకి కుప్పం నాయకులు నివాళి



**కుప్పం,మేజర్ న్యూస్:** చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాతృమూర్తి లక్ష్మీ భారతిమ్మ గారికి కుప్పం మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు రాజకుమార్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైకుంఠ సమారాధన పులివర్తి వారి పల్లి గ్రామం, పాకాల మండలంలో జరిగిన కార్యక్రమానికి కుప్పం మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు రాజకుమార్, పలువురు టీడీపీ నాయకులు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ భారతిమ్మ ఆత్మకు శాంతి కలగాలని అదేవిధంగా పులవర్తి నాని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాణిపాకం వెంకటేష్ , కుప్పం మున్సిపల్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఆర్ముగం మరియు నాయకులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో పులివర్తి నాని



**శ్రీకాళహస్తి అర్జున్, మేజర్ న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆయనకు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. ఆయన వెంట తెలుగుదేశం నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, ఆలయ అధికారులు ఉన్నారు.

**శివుని సేవలో మహేశ్వర్ రెడ్డి** ఏ ఎన్ ఆర్ గ్రూప్ అధినేత అల్లూరు మహేశ్వర్ రెడ్డి గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు కుటుంబ సమేతంగా ఆలయానికి చేసిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు రాహ్మీ పూజలో అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు ఆశీర్వచనం అందజేశారు.

## బ్యాంకులలో పోలీసుల తనిఖీలు!

పుంగనూరు మేజర్ న్యూస్: పట్టణంలోని అన్ని బ్యాంకులను ఎస్ పి మణికంఠ చందోల ఆదేశాల మేరకు సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ట్రైనీ ఎస్ఐ రమేష్ బ్యాంకుల్లోని సీసీ కెమెరాలు బ్యాంక్ సెక్యూరిటీ గూర్చి అన్ని బ్యాంకుల లోను తనిఖీలు నిర్వహించారు .



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల తనిఖీ



**సూళ్లూరుపేట మేజర్ న్యూస్ :** పట్టణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను గురువారం తిరుపతి జిల్లా సమన్వయకర్త పద్మజ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి విద్యార్థుల యొక్క హాజరు రికార్డును పరిశీలించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు విద్యను అభ్యసించడంలో ముందడుగు వేస్తుందని ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు విద్యార్థులతో మమేకమై విద్యను అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు మన మీద ఉంచిన నమ్మకం ఒమ్ము చేయకుండా అన్ని మనమే అనే విధముగా విద్యార్థులతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారమే అందించాలని భోజనం విషయంలో అశ్రద్ధ చూపిస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని తెలియజేశారు, భోజనం వండే సమయంలో వడ్డించే సమయంలో భోజన పాత్రలపై మూతలు వేయాలని విద్యార్థులకు భోజనం ముందు భోజనం తర్వాత చేతులను పరిశుభ్రంగా పరుచుకునేందుకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సలహాలు సూచనలు అందించారు. జిల్లా సమన్వయకర్త అధికారి తో పాటు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేచర్ల వాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన గంగవరం తహసీల్దార్



**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని గంగవరం తహసీల్దార్ పి.రేఖా గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు.సాధారణ బదిలీల్లో భాగంగా ఎస్.ఆర్.పురం మండలం నుంచి గంగవరం మండలానికి విచ్చేసిన ఆమె విధుల్లో చేరిన అనంతరం మొదటిసారిగా స్థానిక ఎమ్మెల్యేను కలవడం జరిగింది. మండలంలో రెవిన్యూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, గిరిధర్ గోపాల్ తదితరులున్నారు.

# జాతీయ స్థాయిలో తడుకు విద్యార్థుల ప్రతిభ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జూలై 28 నుంచి 31వరకు నిర్వహించిన పోటీలలో తిరుపతి జిల్లా వడమాల పేట మండలం, తడుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఢిల్లీ వేదికగా జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన ఇన్నోవేషన్ సెల్ వర్క్ షాప్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి విద్యార్థులను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీటీఈ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ విద్యార్థులకు ఇన్నోవేషన్ కోటాలో ఉత్తమ ప్రదర్శన అవార్డును అందజేశారు. దీంతో ప్రతిభచూపిన విద్యార్థులకు ఐఐటీ, నిట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో ప్రత్యేక కోటా కింద సీట్లు కేటాయిస్తామని తెలిపారు. తడుకు చెందిన విద్యార్థులు హేమశ్రీ, గీతిక, హేమంత్ సోలార్ మిని పాస్ట్ కంపోస్టర్ను తయారు చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. విద్యార్థులకు సహాయసహకారాలు అందించిన జిల్లా సైన్స్ అధికారికే భాను ప్రసాద్ను వారు ప్రత్యేకంగా అభినందించారు.